పరమ కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

## 92. అల్ లైల్ సూరా పరిచయం

మక్కాలో అవతరించింది. 21 ఆయత్‌లు, ఒక రుకూ ఉన్నాయి.

సూరతుల్ లైల్, సూరతుష్షమ్స్ రెండింటి శీర్షిక ఒక్కటే. సూరతుష్షమ్స్‌లో మానవ ఆత్మ పరిశుద్ధతలో మానవ శ్రేయం చూపబడింది. మానవ ఆత్మను అపవిత్రపర్చడంలో వారి వినాశం చూపబడింది. (అష్షమ్స్ 9, 10)

ఇప్పుడు సూరతుల్‌లైల్‌లో మానవ ఆత్మను పరిశుద్ధపరచే వస్తువు లేవి? అపవిత్రపరచేవి ఏవి? మానవుణ్ని సఫలుడు చేసేవి ఏవి? అన్నది స్పష్టం చేయబడింది. అవి

1. దైవమార్గంలో సొమ్ము ఖర్చు చేయడం. 2. దైవానికి భయపడుతూ జీవితం గడపడం. 3. సత్కార్యానికి ప్రతిఫలం నిస్సందేహంగా పుణ్యమని తలచడం. అదేవిధంగా మనిషిని విఫలుడు చేసే పనులు.

1. మంచి పనులలో ధనం ఖర్చు చేయకపోవడం అంటే పిసినారితనం చూపడం.

2. దైవానికి భయపడక పోవడం. అంటే దైవ అవిధేయతకు పాల్పడుతూ ఉండటం.

3. శిక్ష, బహుమానాన్ని తిరస్కరించడం, మంచి పనికి మంచి ప్రతిఫలం ఏదీ లేనప్పుడు, మంచి పని చేయాలన్న ఆసక్తి ఉండదు. ఆ విధంగా మనిషి రాత్రింబగళ్ళు కీడు చేస్తూనే ఉంటాడు.

## 92. అల్ లైల్

**ఆయత్‌లు : 21** **అవతరణ : మక్కాలో**

పరమ కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

(1) రాత్రి సాక్షిగా, అది క్రమ్ముకున్నప్పుడు (2) పగలు సాక్షిగా, అది ప్రకాశవంతం అయినపుడు

(3) మరియు మగ, ఆడలను పుట్టించిన ఆయన సాక్షిగా (4) నిస్సందేహంగా మీ ప్రయత్నాలు భిన్నమయినవి.

آیاتُها 21 سُورَةُ اللَّيْلِ مَكِّيَّةٌ 92 رُكُوعُها 1

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

وَالَّيْلِ اِذَا يَغْشٰى ۙ﴿1﴾

وَالنَّهَارِ اِذَا تَجَلّٰى ۙ﴿2﴾

وَمَا خَلَقَ الذَّكَرَ وَالْاُنْثٰٓى ۙ﴿3﴾

اِنَّ سَعْيَكُمْ لَشَتّٰى ؕ﴿4﴾

1 – 4 వాక్యాలు

రాత్రీ పగలు వేరువేరయినట్లుగానే రెండింటిలో పెద్ద వ్యత్యాసం ఉన్నట్లే, పురుషుడు, స్త్రీ కూడా వేర్వేరుగా ఉంటారు. ఇద్దరిలో గొప్ప తేడా ఉంది.

ఇదేవిధంగా మానవుల కర్మలు కూడ వేర్వేరు. ఒకరు మంచి చేస్తుంటే మరొకరు చెడు చేస్తున్నారు. కనుక ఇద్దరి పర్యవసానమూ ఒక్కటి కాదు. మంచి పనులు చేస్తున్న మనిషి నిశ్చయంగా స్వర్గంలోకి పోతాడు. చెడు పనులు

فَاَمَّا مَنۡ اَعۡطٰى وَاتَّقٰىۙ ﴿5﴾

وَصَدَّقَ بِالۡحُسۡنٰىۙ ﴿6﴾

فَسَنُيَسِّرُهٗ لِلۡيُسۡرٰىؕ ﴿7﴾

وَاَمَّا مَنۡۢ بَخِلَ وَاسۡتَغۡنٰىۙ ﴿8﴾

وَكَذَّبَ بِالۡحُسۡنٰىۙ ﴿9﴾

فَسَنُيَسِّرُهٗ لِلۡعُسۡرٰىؕ ﴿10﴾

وَمَا يُغۡنِىۡ عَنۡهُ مَالُهٗۤ اِذَا تَرَدّٰىؕ ﴿11﴾

اِنَّ عَلَيۡنَا لَلۡهُدٰىۖ ﴿12﴾

وَاِنَّ لَنَا لَلۡاٰخِرَةَ وَالۡاُوۡلٰى ﴿13﴾

فَاَنۡذَرۡتُكُمۡ نَارًا تَلَظّٰىۚ ﴿14﴾

(5) ఇంకా దైవమార్గంలో ధనం ఖర్చుచేసిన వాడు, దేవుని అవిధేయతకు భయపడినవాడు

(6) సత్కార్యానికి ప్రతిఫలాన్ని నమ్మినవాడు

(7) అతనికి మేము సులభమార్గాన్ని సరళం చేస్తాము.

(8) మరియు పిసినారితనం చూపినవాడు, దైవం పట్ల నిర్లక్ష్యం వహించినవాడు

(9) ఇంకా పుణ్యానికి ప్రాప్తించే సత్ఫలితాన్ని ధిక్కరించినవాడు (అంటే పుణ్యానికి మంచి ప్రతిఫలం ఏదీ లేదు. పరలోకమూ లేదు. నరకమూ లేదు అని చెప్పినవాడు)

(10) అతనికి మేము కఠినమార్గపు సౌకర్యం కలిగిస్తాము. (అంటే నరక మార్గంలో నడవడం అతనికి సులభం చేస్తాము) (11) ఇంకా నరకపు గోతిలో పడినప్పుడు అతని సొమ్ము అతనికి ఏమాత్రం ప్రయోజనం చేకూర్చదు. (12) మా పని అయితే సన్మార్గం చూపడమే. (13) మరియు ఇహపరాల యజమానులం మేమే. (14) కాబట్టి నేను మిమ్మల్ని భగభగా మండే అగ్ని నుండి హెచ్చరించాను.

చేస్తున్నవాడు నిశ్చయంగా నరకానికి పోతాడు. అల్లాహ్‌కు వ్యతిరేకంగా, ప్రవక్తకు వ్యతిరేకంగా, ధర్మానికి వ్యతిరేకంగా తయారయి, ధర్మాన్ని అంతం చేయగోరే వారు తప్పక నాశనం అవుతారు. ధర్మాన్ని స్వీకరించిన వారు, ప్రవక్తకు సహకరించిన వారు నిశ్చయంగా ఇహపరాలలో సఫలురవుతారు.

5 – 7 వాక్యాలు

నేను చేస్తున్న మంచి పనికి మంచి ప్రతిఫలం తప్పక లభిస్తుందని మనిషి నమ్మకం. విశ్వాసం కలిగి ఉండాలి. మంచి పనికి పర్యవసానం తప్పక మంచిదవుతుంది. ఇటువంటి మనిషి ఇహపరాలలో తప్పక సఫలుడవుతాడు. దైవప్రవక్త (స) సెలవిచ్చారు : ప్రతి రోజు ఉదయం ఇద్దరు దూతలు దిగివస్తారు. ఒక దూత ఇలా ప్రార్థిస్తాడు, "అల్లాహ్! నీవు దాత మరియు ధనం ఖర్చుచేసే వాని సంపదలో వృద్ధిని కలిగించు." రెండవ దూత ఇలా ప్రార్థిస్తాడు, "ఇవ్వని వాడయిన పిసినారి, లోభి సంపదను తగ్గించి వేయి. అతడ్ని నాశనం చెయ్యి." (సహీహ్ బుఖారీ – హ.నెం. 1351)

8 – 10 వాక్యాలు

మనిషికి పరలోకంపై నమ్మకం లేనపుడు అతను శిక్షాబహుమానాలను త్రోసిపుచ్చినపుడు అతనికి పాపాలు చేయడమూ సులభమే, నరక మార్గాన నడవడమూ సులభమే.

(15) పరమ దౌర్భాగ్యుడే నరకంలో పోతాడు.

(16) వాడు ధిక్కరించి, మొహం త్రిప్పుకున్నవాడు
(17) ఇక దైవభీతిపరుడు, పాపపుణ్యాల విచక్షణ
పాటించేవాడు మాత్రమే నరకం నుండి కాపాడ
బడతాడు. (18) పవిత్రతను పొందడానికి తన
సొమ్మును ఇచ్చేవాడు (19) అతనిపై ఒకరి ఉపకారం
ఉన్న కారణంగా ప్రత్యుపకారం తీర్చుకోవడానికి
ఇవ్వడు. (20) అందుకోసం కాకుండా తన
ప్రభువు అనుగ్రహం పొందటానికి ఇస్తాడు.
(21) నిశ్చయంగా ఆయన (అల్లాహ్) కూడా
సంతసిస్తాడు.

لَا يَصْلٰىهَآ اِلَّا الْاَشْقَى ﴿15﴾
الَّذِيْ كَذَّبَ وَتَوَلّٰى ﴿16﴾
وَسَيُجَنَّبُهَا الْاَتْقَى ﴿17﴾
الَّذِيْ يُؤْتِيْ مَالَهٗ يَتَزَكّٰى ﴿18﴾
وَمَا لِاَحَدٍ عِنْدَهٗ مِنْ نِّعْمَةٍ تُجْزٰٓى ﴿19﴾
اِلَّا ابْتِغَآءَ وَجْهِ رَبِّهِ الْاَعْلٰى ﴿20﴾
وَلَسَوْفَ يَرْضٰى ﴿21﴾ ع 1 21 17

11 – 14 వాక్యాలు

అల్లాహ్ ఈ ఆయత్‌లలో మక్కావారిని హెచ్చరిస్తున్నాడు. సన్మార్గం చూపడమే నా పని. మార్గంపై నడవడమూ, నడవకపోవడమూ మీ ఇష్టం. సన్మార్గంపై నడిస్తే సఫలురవుతారు. సన్మార్గాన్ని విడిచిపెట్టినట్లయితే పరాజితులు, విఫలురు అవుతారు.

15 – 21 వాక్యాలు

దైవప్రవక్త (స) సెలవిచ్చారు. నరకంలో షఖీ అయిన వాడే ప్రవేశిస్తాడు. సహబాక్రామ్ (రజి) అంటున్నారు. ప్రవక్తా! షఖీ అయినవాడు ఎవరు? అని. ఆయన (స) సెలవిచ్చారు, "ఆయన (స) ఆజ్ఞను స్వీకరించనివాడు, దైవ అవిధేయతకు పాల్పడేవాడు." (మస్నద్ అహ్మద్)

దైవప్రవక్త (స) సెలవిచ్చారు : "నా ఉమ్మత్ (అనుచర సమాజం) యావత్తూ స్వర్గంలో ప్రవేశిస్తారు. నన్ను వ్యతిరేకించిన వారు తప్ప. సహబా (రజి) అడిగారు, దైవప్రవక్తా! మిమ్మల్ని ఎవరు వ్యతిరేకిస్తారు? మీ ఉమ్మతీ అయిన వ్యక్తి మిమ్మల్ని ఎలా వ్యతిరేకిస్తాడు? అందుకు దైవప్రవక్త (స) జవాబిచ్చారు, "నాకు విధేయుడయిన వాడు, నా ఆజ్ఞను పాటించిన వాడు స్వర్గంలో ప్రవేశిస్తాడు. నాకు అవిధేయుడు, నా ఆజ్ఞను పాటించని వాడు నన్ను వ్యతిరేకించిన వాడవుతాడు." (సహీహ్ బుఖారీ – హ.నెం. 6737)

https://teluguislam.net/quran/